# ఏడుపుగొట్టు కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

## అగ్ని సమాధి

రాత్రి పదకొండు గంటలవుతోంది.

కరెంటు పోవడంతో — గదంతా చీకటిగా ఉంది.

అహల్య అలాగే పడుకుని ఉంది. లేచి దీపం వెలిగించుకోవాలని పించలేదు. దుఃఖంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉందామె. తన బ్రతుకులో వ్యాపించిన కారుచీకట్లని తొలగించుకొనే మార్గం ఆలోచించాలి కాని — ఈ గదిలో తాత్కాలికంగా ఏర్పడిన చీకటి గురించి బెంగ దేనికి—? ఆమె పక్కలో ఆదమరిచి నిద్రపోతున్నారు ఇద్దరు చిన్నారులు... ఐదేళ్లలోపు వయసులో ఉన్న పసిపిల్లలు... ఇరువురూ ఆడపిల్లలే! అక్కడే మొదలయింది సమస్య. తన భర్తలో 'మార్పు' రావడానికి కారణం అదే! అతనికి 'కొడుకు' కావాలనుంది. కాని... వరుసగా ఇద్దరూ కూతుళ్లే కావడంతో — ఆ కోపం తన మీదకు మళ్లింది. తనేం చేయగలదు...? మగపిల్లలు పుట్టేలా చేయడం తన చేతుల్లో లేదుకదా! ప్రకృతి ఆడదానికి మాతృత్వాన్ని మాత్రమే కల్పించింది కాని — తన ఇష్టప్రకారం సంతానాన్ని కనే అవకాశం ఆమె కివ్వలేదు. ఇదెందుకు అర్థం చేసుకోడు పురుషుడు...?

బయట సన్నగా వర్షపు జల్లు పడుతున్న చప్పుడు...

తన కళ్లు... నిశ్శబ్దంగా రాల్చుతున్న కన్నీళ్ళతో తలగడ తడిసిపోతోంది... గదిలోపల నుండి మాటలు... నవ్వులు... శేషగిరి... వనజ... తన భర్తే... ధైర్యంగా తమ ఇంట్లోనే పరాయి ఆడదానితో కులుకుతున్నాడు... వారి సరస, శృంగార వ్యవహారమంతా తన చెవినబడుతూనే ఉంది. వాళ్ల ధ్యేయం కూడా అదే... తనని మరింత బాధపెట్టాలని... ఏడ్పించాలని నిస్సిగ్గుగా ప్రవర్తిస్తున్నారు.

ఏడేళ్ళ క్రిందట తన మెడలో తాళి కట్టేడు శేషగిరి. నిజంగా అది చాలా గొప్ప పని. ఆ పని చేసినందుకు అతడ్ని దేవుడనొచ్చు. తన పరిస్థితి అలా ఉండప్పుడు. నాగరికత తెలియని పల్లెటూరి యువతి తను.. అక్షర జ్ఞానం లేదు. తినడానికి తిండిలేని కటిక పేదరాలు... తల్లి మినహా మరెవ్వరూ లేని అనాథ. సహృదయంతో తన అర్థాంగిగా స్వీకరించిన అతని ఔదార్యాన్ని ఈనాటికీ శంకించడం లేదు తను. ఎంతో ప్రేమగా చూసుకున్నాడు. ఆయన అనురాగపు ప్రవాహంలో తను ఉక్కిరి బిక్కిరయింది. ఏ లోటూ చేయకుండా ఎంత అపురూపం చేశాడని...! ఫలానాది కావాలని నోరుతెరచి అడక్కముందే... పెదవి విప్పి చెప్పకముందే... మనసు కనిపెట్టి మసలుకునేవాడు.

తను ప్రేమ ఫలించి తను గర్భం ధరించింది. అప్పుడు కాలు క్రింద




పెట్టనివ్వకుండా మరింత గారాబం చేశాడు. ఎన్నో మందులు... టానిక్కులు... పండ్లు, ఫలాలు... "ఇన్ని ఎందుకండీ" అంటే "నువ్వు పండంటి బాబుని నాకు కానుకివ్వాలి" అనేవాడు. కాని... అలా జరగలేదు. ఆడపిల్ల పుట్టింది. అప్పట్నుంచి మొదలయింది తన దుస్థితి... దురదృష్టం. ఆరోజునుండి ఈనాటిన రకూ అన్నీ గడ్డురోజులే... తన అసంతృప్తిని ఎలాగో భరించి, తనకి రెండో అవకాశమిచ్చేడు భర్త. కాని... లాభం లేకపోయింది. ఆ దేవుడికెందుకో తన మీద దయ కలుగలేదు. మళ్లీ ఆడపిల్లే... తన భర్తకి పూర్తి విరసన ఏర్పడింది. నిరాదరణ కలిగింది తన మీద. ప్రేమ, అనురాగం స్థానంలో — కోపం... కసి... చీటికి మాటికి కసురుకోవడం... అప్పుడప్పుడు చేయిచేసుకోవడం... ఇంట్లో ఉన్నంతసేపు పిల్లలిద్దరూ తన కంటబడితే చంపేస్తానన్నాడు.

తన రాత ఇలా ఏడుస్తుంటే మహమ్మారిలా దాపురించింది వనజ... ఆడదాని శత్రువు ఆడదే... అన్న మాట నిజం. తన బ్రతుకు అస్తవ్యస్తం చేసి, కాపురం ముక్కలు కావడానికి కారకురాలయింది— ఆ మహాతల్లి. ఆమె కూడా తన భర్త పనిచేసే ఆఫీసులోనే ఉద్యోగం వెలగబెడుతుందట. మనిషి అందంగానే ఉంటుంది. తనకంటే కూడా బాగుంటుంది. షోకులు పడుతూ, హొయలు పోతూ... పన్నెండు నిసనక్రరలా తిప్పుకుంటూ తిరుగుతుంది కాబట్టి— మగాడి మనసుని లాగేస్తుంది. నిండా ముప్ఫయి ఏళ్లు కూడా ఉండవామెకి. కాని... అప్పటికే పెళ్లి కావడం... ఆ పూర్ 'హస్‌బెండ్' ఆమెగారి ప్రవర్తనని భరించే విశాల హృదయం లేక వదిలేయడం కూడా జరిగింది. ఆమె లక్ష్యపెట్టలేదు... లెక్కచేయలేదు. చీమ కుట్టినట్లు కూడా 'ఫీల్' కాలేదు. మొగుడు ఉన్నా లేకపోయినా ఒకటే... అన్నట్లు ప్రవర్తించసాగింది. లోకంలో మగాళ్ళకి కరువా...? ఆడది మనసు పడాలేకాని— ముందుకొచ్చే పురుషు లెంతమందో... అలా, వనజ దృష్టి శేషగిరి మీదపడింది. అతను ఆరోగ్యంగా, బలంగా, చురుగ్గా, హుషారుగా బాగుంటాడు. శేషగిరికి తెలిసిపోయింది— వనజ సంగతి. ఆమె తన మీద కన్నేసిందన్న సంగతి... మరింత శ్రద్ధగా ఆమెతో 'డీల్' చేయసాగాడు. అందరి మగాళ్ళలా అతను కూడా తన భార్యని వనజతో పోల్చి చూసుకున్నాడు. ఛీ... ఛీ... అహల్యదీ ఓ అందమేనా! జిడ్డు మొహం... అదీను వనజకేం తక్కువ... అప్సరస...

వనజ మరికొంత చొరవ చూపించ అసలు మరి. మొగుడి ద్వారా లభించ సదక సుఖం— అందుబాటులో లేకపోవడంతో ఆమెకి వెర్రెత్తినట్లుగా ఉంది. శేషగిరి ఆమె 'గ్రీన్ సిగ్నల్' అందుకున్నాడు. ఇరువురూ కలిసి 'నాగార్జునసాగర్' వెళ్ళేసి, అక్కడ 'గెస్ట్‌హౌస్'లో శారీరక సంబంధానికి శ్రీకారం చుట్టేరు. అలా వారిద్దరి మధ్యన 'వ్యవహారం' ఏర్పడింది. కొన్నాళ్లకు వనజకి విడాకులు మంజూరైనాయి. అప్పుడు శేషగిరికి ఆలోచన వచ్చింది. దాన్ని వనజకి చెప్పాడు. ఆమె ఒప్పుకుంది. ఇక... ఆ క్షణం నుండి వారిద్దరూ ఒకటై 'అహల్య'ని దిలించుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. నయాన్నో... భయాన్నో... మంచితనంగా... కోపంగా... అన్ని రకాలుగా ఆమెకి చెబుతూ వచ్చేరు. ఈ పిల్లల్ని తీసుకుని ఈ ఇల్లు వదిలిపెట్టి పొమ్మని... కాని తను ఈ పాడులోకంలో ఒంటరిగా బ్రతకలేదు. పొట్టపోసుకునే మార్గంలేదు. ఇద్దరు ఆడపిల్లల్ని తీసుకుని ఎటుపోతుంది? ఈ మగ మృగాలు తనని పాడుచేయకుండా ఉండవు. కాబట్టి చావైనా బ్రతుకైనా ఈ ఇంట్లోనే! తన భర్త కూడా ఎంత విచిత్రంగా మారిపోయాడు...! పూర్తిగా వనజకి దాసుడయ్యాడు. తనని చూస్తే చాలు బద్ధ శత్రువులా మండిపడతాడు. అవును మరి! ఆమె బంగారు పిచ

అందంతోపాటు— మంచి ఉద్యోగం వుంది. ఆమెకీ నెలకు 15 వందల జీతం. అదిగాక— ఆమె పేరువ పుట్టింటివారు రెండు లక్షల ఆస్తి కూడా రాసివుంచారు. ఈ ధీమాతోనే ఆమె మొగుడ్ని వదులుకుంది. శేషగిరి ఆ ఆస్తిమీద కన్నేసాడు. అందుకే... వనజని తమ గుప్పిట్లోంచి జారిపోనివ్వకుండా జాగ్రత్తపడుతున్నాడు.


తన అడ్డు తొలగించుకుని— వారిద్దరూ 'రిజిష్టర్ మ్యారేజ్' చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. ఇందుకోసం వారిద్దరూ కలిసి ఎంతో బాధపెడ్తున్నారు తనని. వాళ్ళిద్దరికీ దాసీదానిలా చాకిరీ చేయాలి తను. వనజ విడిచిన బట్టలు తను ఉతకాలి. వాళ్లకి వంట మనిషి తను. వాళ్ల ఎంగిలి కంచాలు తను కడగాలి. ఇన్ని చేస్తున్నా అప్పుడప్పుడూ తన మీద చెయ్యిచేసుకుంటూ ప్రతాపం చూపిస్తూ ఉంటాడు భర్త. ఇప్పుడు పరిస్థితి మరింత విషమించింది. తెల్లారేలోపల— పిల్లల్తోసహా ఈ ఇల్లు విడిచి పోవాలట. వాళ్ల నిద్రలేచేసరికి ఆ ఇంట్లో తను ఉండటానికి వీల్లేదని శాసించేడు భర్త. దీని వెనక వనజ ప్రోద్బలం వుంది. అప్పటికి సమయం తెల్లవారుజామున మూడు గంటలయింది. ఈ సమస్యకి — ఒకే ఒక పరిష్కారం ఉంది అంతే అలాగే చెయ్యాలి. అప్పుడు కథ 'సుఖాంతం'. ఎవ్వరికీ ఏ సమస్యలూ ఉండవు. వాళ్ల పడగ్గది తలుపులు దగ్గరగా చేరవేసి ఉన్నాయి. అహల్య పిల్లల్నిద్దర్నీ ఆ గదిలోకి చేర్చింది. కిచెన్‌రూంలోకి వెళ్లి, నిండుగా ఉన్న 'కిరోసిన్' డబ్బా తెచ్చింది. తను కూడా ఆ గదిలోకి వెళ్ళి, తలుపులు వేసి తాళం బిగించింది. కిటికీ లోంచి ఆ తాళపు చెవిని అవతలకు గిరాటు కొట్టింది. ఆ గదిలోంచి బయటకు పోయే మార్గం లేదిక... ఆ గదిలో ఉన్న మనుషులు— అహల్య, ఇద్దరు చిన్నారి పాపలు— శేషగిరి, వనజ... వాళ్ళిద్దరూ గాఢ నిద్రలో ఉన్నారు— అర్ధనగ్నంగా... ఒకర్నొకరు పెనవేసుకుని... బ్రతికుండగానే నాకు నరకం చూపేరు. ఇప్పుడు ఆ పని నేను చేస్తాను. అనుభవించండి. డబ్బాలో ఉన్న కిరసనాయిల్‌ని ఆ గదినిండా చల్లింది. వాళ్ళు పడుకున్న మంచంమీద మరి కాస్త ఎక్కువగా... అప్పుడు ఉలిక్కిపడి లేచారిద్దరూ... భయంతో దిగ్భ్రాంతి చెందటంవల్ల — వారినోట మాట రాలేదు. అహల్య నిలబడివుంది ఆదిశక్తిలా... జుట్టు విరబోసుకుని... నుదుటి కుంకుమ అస్తవ్యస్థమై... ఆమె చేతిలో అగిపెట్టె సిద్ధంగా ఉంది...

"మనందరికీ ఇవి చివరి క్షణాలు... నమ్మకముంటే దేవుణ్ని స్మరించుకోండి..."

"అహల్యా... వద్దు... నా మాటవిను..." శేషగిరి గాబరా చెందాడు. తలుపుకున్న తాళంకేసి నిస్సహాయంగా చూసేడు. ఏ క్షణంలోనైనా వెలగడానికి తయారుగా ఉంది— ఆమె చేతిలో అగ్గిపుల్ల... వనజ వణికిపోతూ ఉంది.

"నేనీ నిర్ణయానికి రావడానికి మీరే కారణం! నాతోపాటు మీరూ ఉండకూడదు. ఒసేయ్ వనజా... నిన్ను వదిలిపెట్టానంటే మరో కాపురం కూల్చుతావు. మరో ఆడదానికి నాలాంటి గతి పట్టిస్తావు. నీలాంటి చీడపురుగు ఈ మంటల్లో శలభంలా మాడిపోవలసిందే..." ఇక ఆలస్యం చెయ్యలేదు అహల్య. అగ్గిపుల్ల గీసి వాళ్లమీదకు వేసింది. మంట భగ్గునలేచి కార్చిచ్చులా ఆ గదంతా వ్యాపిస్తోంది. సజీవంగా కాలిపోతున్నారు— ఐదుగురు మనుషులు... ఐదు ప్రాణాలు నిలువునా దహించుకుపోతున్నాయి... అగ్ని దేవుడు ఆ గదిలో భయానకంగా విహారం చేస్తున్నాడు...

**అవధానుల సుధాకర రావు** *




# ఆంధ్రభూమి

### సచిత్రవారపత్రిక

*

## ముఖచిత్రంపై అందాల పాఠకురాలు!

ప్రస్తుతం పత్రికల కవర్ పేజీలన్నీ సినిమా గ్లామర్‌కే అంకితమైపోయాయి. ఆంధ్రభూమి కొంతలో కొంత వైవిధ్యాన్ని చూపిస్తున్న సంగతి పాఠకులకు తెలుసు.

ఎన్నో కొత్త ప్రయోగాలకు పేరు పొందిన ఆంధ్రభూమి సచిత్ర వార పత్రికలో మరొక సరికొత్త ఆకర్షణ:

అందాల పాఠకురాలిని ఆంధ్రభూమి ముఖచిత్రంగా అప్పుడప్పుడు అలంకరించాలని అనుకుంటున్నాము. అందుకు అందాల పాఠకురాండ్రంతా ముందుకు రావాలని మా విజ్ఞప్తి. ముఖచిత్రంపై ముద్రణకు కలర్ ఫోటో కావలసి వస్తుంది. ఫుల్ సైజు (21 x 25) కలర్ ఫోటో చాలా ఖర్చుతో కూడినపని. ఫోటో ఏంగిల్ కూడా ఇంపార్టెంటు. ఫోటోగ్రాఫర్ సామర్ధ్యం మీద కూడా అందం ఆధారపడి ఉంటుంది.

ముందుగా మీ బ్లాక్ అండ్ వయిట్ క్లోజప్ బస్ట్ ఫోటో (కేబినెట్ సైజ్) పంపించండి. మేము లెటర్ రాశాక కలర్ ఫోటో తీయించి పంపించుదురుగాని. దగ్గరలో వుంటే మేమే మా ఫోటోగ్రాఫర్‌ని పంపించి కలర్ ఫోటో తీయిస్తాము. లేదా మీరు తీయించి పంపించ వచ్చు. ఖర్చులు మేమే భరిస్తాం.

ఫోటోతోపాటు మీ అడ్రసు బయోడాటా వివరాలు కూడా తప్పకుండా రాయాలి.